# సంధ్యా సమస్య



**నేను రిక్షాకోసం నిలుచున్నాను. నేను నిలుచున్న ప్రాంతం రిక్షాలు తిరిగే ప్రాంతం కాదు.**

బస్సుడిపోనుంచి ఈ ప్రాంతానికి వచ్చే రిక్షాలు మాత్రం ఇక్కడినుండి మనుష్యుల తీసుకెళ్తాయి. నేను బస్సుస్టాండుకు వెళ్ళవలిసి వుంది. రిక్షాకోసం నిరీక్షిస్తూ నిలుచున్నాను.

సాయంకాలం ఐదు అయింది. చలి కాలం. చీకటి పడటానికి కొద్ది సమయం మాత్రం వుంది.

కొంచెం దూరములో రిక్షాఆగింది. రిక్షా దగ్గరికి నడిచి వెళ్లాను. నేను రిక్షా దగ్గరికి వెళ్ళేసరికి రిక్షావాడు అంటున్నాడు "రెండిస్తావేమిటి? —మూడు మాట్లాడింది" అంటున్నాడు. రిక్షాలో వచ్చిన వ్యక్తి.'రెండు మాట్లాడింది మూడు కాదు" అన్నాడు. "కాదు మూడు."అన్నాడు రిక్షావాడు. వచ్చిన వ్యక్తి ధోవతి, నేరో షర్టు వేసుకొన్నాడు. చేతిలో లెదర్ బ్యాగుంది. కళ్ళకు అద్దాలున్నాయి.

రిక్షావాని ముఖం నాకు తెల్సు. ఈ ప్రాంతంలోకి చాలాసార్లు వస్తుంటాడు.

సిహెచ్. మధు

రిక్షాలో వచ్చిన వ్యక్తి కొత్తవాడు. రిక్షావాడు అబద్ధమాడుతున్నాడంటే. నాకు నమ్మశక్యం కాలేదు. కాని బస్సుస్టాండు నుంచి మూడు రూపాయలు ఎక్కువే.

రిక్షావానికి, వచ్చిన వ్యక్తికి ఘర్షణ పెరిగింది. రిక్షావాడు మాట్లాడింది "మూడు" అంటాడు. వచ్చిన వ్యక్తి "రెండు" అంటాడు. అల్లరి పెరిగింది. "మీరంతా దొంగలు. నీతిలేదు కాబట్టి మీ బ్రతుకు ఇలావుంది" అంటూ మూడు ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఆ మాట రిక్షావాని గుండెల మీద తగిలిన మాట నిజమే. —ఏమీ అనలేదు.

రిక్షావాని తలకు రుమాలుంది. గీతల బనీను వేసుకొన్నాడు. కాకి నిక్కరు తొడుక్కున్నాడు. కాళ్ళకు చెప్పులు లేవు. అంత చలికాలంలో కూడా ముఖంమీద చెమట వుంది.

నాకు వీని రిక్షాలో పోవటం నే వుంది. కాని వేరే రిక్షాలేదు. బస్సుకు ం లేదు. అడిగాను. రెండు మాత్రమే ఇస్తానన్నాను.

వాడు నాకు తెల్సు. ఎన్నో సార్లు వీని రిక్షాలో వచ్చాను.

రిక్షాలో కూర్చున్న తర్వాత. రిక్షానడుస్తున్నప్పుడు అడిగాను. "నా వద్ద రెండు. ఆయన వద్ద మూడు అడుగుతున్నావేమని. మీరు నాకుతెల్సుకదా అందుకు" ఈజవాబు నాకు సంతృప్తి కలిగించలేదు.

రిక్షావాడు వెనుకకు మరలి చూచాడు. "నిజం చెప్పాలా. మాట్లాడింది రెండు" అన్నాడు.

నేను ఆశ్చర్యపోయాను. "ఎందుకు అబద్ధమాడావు. మూడు ఎందుకు వసూలు చేశావు?"

మళ్ళీ ఓసారి వెనక్కు మరలి చూచాడు "తప్పే కాని పైసలు చాలనపుడు ఏం చేస్తాం? మూడంటే ఎవరైనా నా రిక్షాలో వస్తారా? రెండు తీసుకొంటే నాకు చాలుతాయా?"

నేనేమీ జవాబియ్యలేదు.

"ఇట్లా అబద్ధమాడకపోతేరాత్రికి కావల్సిన పది రూపాయలు ఎలా వస్తాయి నాకు."

"పది ఎందుకు రిక్షా కిరాయా?"

"కాదు. అప్పు. ఎనిమిది రోజుల క్రితం ఒక మార్వాడీ దగ్గర అప్పు తీసుకొన్నాను. నా పెళ్ళాం కాన్పు కోసం డాక్టర్‌కు లంచ మివ్వటానికి. రెండు వందల యాభై అప్పియిచ్చాడు. అతని బాకీ తీర్చే పద్ధతి- ముప్పై రోజుల వరకు ప్రతి దినం పది రూపాయలివ్వాలి."

"అంటే యాభై బత్తా నెలకు"

---

చురకలు :

## దొర

నువ్వురిమి చూసినప్పుడేమో
ఊరంతా పాలేర్లే
వాళ్ళూర్మించి తరిమికొడ్తే
నీ బతుకంతా పల్లేర్లే

—అలిశెట్టి ప్రభాకర

---

చురకలు :

## ఎరువులు

ఆడవాళ్ల నవలల్లో అవేం
ఎరువులో
పుష్కలంగా పండిస్తారు
ప్రేమపంటలు

—అలిశెట్టి ప్రభాకర్